క్లుప్తంగా

కూలి రూ.300 చెల్లించాలి



డిచ్‌పల్లి: ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కూలి రూ.300లు చెల్లించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్ డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి మండలంలో శనివారం ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు టెంట్, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసే విధంగా నిధుల కొరతను సృష్టిస్తూ పేదలకు పని లేకుండా చేస్తుందని విమర్శించారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని, సంవత్సరానికి కనీసం 250 రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు మురళి, సాయిబాబా, మోహన్, మహిపాల్, గంగాధర్, బాబు, సాయిలు, లక్ష్మీ, సుజాత పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు వినతి



సిరికొండ: మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటు కోసం శనివారం పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌కు కమిటీ సభ్యులు దరఖాస్తు చేశారు. ఈమేరకు కార్యదర్శిని కలిసి విగ్రహం ఏర్పాటు చేయడానికి అనువైన స్థలం చూయించడంతో పాటు అనుమతి ఇవ్వాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కమిటీ అధ్యక్షుడు బడాల సంతోష్, ఉపాధ్యక్షులు ధర్పల్లి బాబురావు, జోగు గణేష్, కోశాధికారి సాగర్, కార్యదర్శి సాయివర్షిత్, సురేష్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం



నిజామాబాద్‌నాగారం: ఇటీవల పార్లమెంట్ ఎన్నికల సమయంలో విద్యుత్‌శాఖ సిబ్బంది ఉత్తమ సేవలందించినందుకు సీఎండీ వరుణ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే. తాజాగా నిజామాబాద్ డివిజన్ డీఈ ఎం శ్రీనివాస్ శనివారం సమీక్ష సమావేశంలో ప్రత్యేకంగా ఏడీఈ తోట రాజశేఖర్, ఏఈ గంగాశేఖర్(సుభాష్‌నగర్)ను సన్మానించారు. మిగత అధికారులు, ఉద్యోగులు కూడా శ్రద్ధతో విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఏఈలు సుమిత, శ్రీనివాస్, అజారుద్దీన్, సబ్ ఇంజనీర్స్ మాలతి, నజ్మా, సిబ్బంది ఉన్నారు.

జీవో విడుదల చేయాలి



నిజామాబాద్‌నాగారం: రెడ్డి కార్పొరేషన్ విధివిధానాలు, పాలకవర్గంపై అధికారికంగా జీవో విడుదల చేయాలని రెడ్డి ఐక్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఆయన శనివారం ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, విన్నవించారు. ఈ విషయమై క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని కోరారు. ఐక్యవేదిక స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ క్యాతం శివ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



ఖలీల్‌వాడి: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంటను నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

రెంజల్(బోధన్): రెంజల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా శ్రావణ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సయ్యద్ ఖలీం హజ్ యాత్ర కోసం 50 రోజుల పాటు సెలవుపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో బోధన్ ఆర్‌డీవో కార్యాలయ డీటీ శ్రావణ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలను జిల్లా అధికారులు అప్పగించారు.

అధ్వానంగా డ్రెయినేజీలు

- ఖానాపూర్‌లో మురుగుకాలువల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు
- మురుగు నిలిచిపోవడంతో దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్‌రూరల్: నగరంలోని ఒకటవ డివిజన్ పరిధిలోగల ఖానాపూర్‌లో డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. డ్రెయినేజీల చుట్టూ పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో మురుగునీరు పారకం నిలిచిపోయి, పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ప్రజలు నానా అవస్థలపాలవుతున్నారు. అయినా నాయకులు, స్థానిక కార్పొరేటర్లు పట్టించుకోకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

ఖానాపూర్‌కు అమ్లెట్ విలేజ్‌లుగా ఉన్న మహమ్మద్ నగర్, వీరభద్రకాలనీ, విఠలేశ్వర నగర్‌లలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగాలేదు. పారిశుధ్య కార్మికులు డ్రెయినేజీల్లో వ్యర్థాలను సకాలంలో తొలగించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అలాగే డ్రెయినేజీల్లో బండరాళ్లు పడటంతో నీటి ప్రవాహానికి అడ్డు వస్తోంది. దీంతో డ్రెయినేజీల్లో వ్యర్థాలు పేరుకపోయి, నీటి పారకం నిలిచిపోతుంది. అలాగే మురుగుకాలువల చుట్టూ పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో డ్రెయినేజీలు కనబడటం లేదు. దీంతో ప్రజలు డ్రెయినేజీలను గమనించక అందులో పడిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి డ్రెయినేజీల వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసివేయాలని ప్రజలు కోరుతున్నారు.




ఖానాపూర్‌లో పిచ్చిమొక్కలతో అధ్వానంగా డ్రెయినేజీలు

సమస్యను పరిష్కరించాలి..



ఖానాపూర్‌తోపాటు గ్రామానికి అమ్లెట్ విలేజ్‌లుగా ఉన్న వీరభద్రకాలనీ, విఠలేశ్వర నగర్, మహ్మద్ నగర్‌లలో డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయి.అధికారులుస్పందించి డ్రెయినేజీలను నిర్మించాలి. –కోర్వ రాజేంద్ర ప్రసాద్, ఒకటో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఖనాపూర్

నేటి చిత్రం..



ప్రగతినగర్ రోడ్డులో నరికివేసిన చెట్లు

హరితహారం చెట్ల నరికివేత



నగరంలో గత ప్రభుత్వ హయాంలో హరితహారం కింద అధికారులు మొక్కలు నాటారు. ప్రస్తుతం మొక్కలు పెరిగి చెట్లుగా మారాయి. కానీ కరెంటు తీగలకు చెట్ల కొమ్మలు అడ్డంగా వస్తున్నాయని ట్రాన్స్‌కో అధికారులు చెట్లను కొట్టివేస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగల కింద కాకుండా ఇతర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ప్రతిభ పురస్కారాల ప్రదానం

ఆర్మూర్: ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రతిభ పురస్కారాలతో సన్మానించారు. డివిజన్‌లోని 13 మండలాలకు చెందిన 35 మంది విశ్వకర్మ విద్యార్థులకు పురస్కారాలు అందించారు. ఆర్మూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ తహసీల్దార్ నాగార్జున, పెర్కిట్ మహిళ ప్రాంగణం అధికారిణి పద్మ, ముప్కాల్ ఎస్సై భాస్కరచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వెవా ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు గద్దె గంగాధర్, సభ్యులు వేల్పూర్ శ్రీనివాస్, సత్య నారాయణ, ఉప్పల నటరాజ్, రాజారాం, లక్ష్మీ నారాయణ, వెంకటరమణ, నాగరాజు, గంగాధర్, శివాజీ, రవీంద్ర, శంకర్ పాల్గొన్నారు.



పురస్కారాలు పొందిన విద్యార్థులతో విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

జీలుగ విత్తనాల పంపిణీ




మాధవనగర్‌లో జీలుగ విత్తన బస్తాలు పంపిణీ చేస్తున్న అధికారులు.. మోపాల్ మండల కేంద్రంలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్, పాల్దా, ముత్తకుంట, గుండారం వ్యవసాయ సహకార సంఘాలలో శనివారం సబ్సిడీపై జీలుగా విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏవో జాదవ్ హీరా మాట్లాడుతూ.. రూరల్ మండల సహకార సంఘాల పరిధిలో ఉన్న సొసైటీ కార్యాలయాల్లో జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ తీసుకువచ్చి మండల విస్తీర్ణ అధికారి వద్ద నమోదు చేసుకొని, తీసుకు వెళ్లాలని తెలిపారు. 60శాతం సబ్సిడీపై 30 కిలోల బస్తా రూ.1116కు అందుబాటులో ఉన్నాయన్నారు. 2.5 ఎకరాలకు ఒక జీలుగు బస్తా మాత్రమే ఇవ్వబడుతుందన్నారు. ఒక రైతుకు గరిష్ఠంగా 3 బస్తాలు మాత్రమే ఇస్తామన్నారు. మాధవనగర్ చైర్మన్ నాగేశ్వర్‌రావు, సీఈవో వంశీకృష్ణ, ఏఈవో స్వాతి లత, రైతులు తదితులు పాల్గొన్నారు.

మోపాల్: మండల కేంద్రంలోని మోపాల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం జీలుగ విత్తనాలను సొసైటీ చైర్మన్ గ్యానాజీ గంగారెడ్డి పంపిణీ చేశారు. డైరెక్టర్లు తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, గంగారాం, సీఈవో సాయి చంద్, రైతులు సాయినాథ్ రెడ్డి, ఉదయ్, చిన్నారెడ్డి, భాస్కర్, భూమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ మండల కేంద్రంలో..

సిరికొండ: మండల కేంద్రంలోగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను శనివారం పంపిణీ చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మోపాల్ మండల సమావేశం



మోపాల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ లతా కన్నీరాం అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. మండల ప్రజాపరిషత్ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో చివరి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కూలీలకు వసతుల కల్పన, కూలి డబ్బులు చెల్లింపులు, తదితర అంశాలపై చర్చించారు. కూలీ రూ.150లోపే వస్తుందని, వసతులు కల్పించడం లేదని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూచించారు. ఎంపీటీసీలు బొడ్డు రఘు, రాములు, రమేష్, ఎంపీడీఓ లింగం నాయక్, అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పిప్రి సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింత లు, మూడు సంవత్సరాలలోపు చిన్నారులు వి ధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించా రు. అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరు లు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో వైద్య శిబిరం



బోధన్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్టీసీ నిజామాబాద్ ఆర్ఎం జానీరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. డిపోకు చెందిన ప్రతి ఉద్యోగి, కార్మికులకు ఆరోగ్య వైద్య పరీక్షలు చేయించినట్లు తెలిపారు. మొత్తం 462 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారని తెలిపారు.

ప్రమాదకరంగా స్తంభం



రుద్రూర్: మండలంలోని కొందాపూర్ శివారులోగల పంట పొలాల్లో విద్యుత్ స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఇటీవల రైతుల వినతితో ట్రాన్స్‌కో అధికారులు కొత్త స్తంభం వేసినప్పటికీ తీగలు లాగడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో స్తంభం వంగిపోవడంతో ఎప్పుడు పడిపోతుందోమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	87,500
22 క్యారెట్స్	67,525		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	35	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
చిక్కుడుకాయ	100	130	గోబి గడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబి పువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అపరిచితుడు (తెలుగు) - 1.30, 7.30
స్క్రీన్-2	ది గార్‌ఫీల్డ్ మూవీ (ఇంగ్లిష్) - 10.45, 4.30, 7.30, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 1.40, మిరల్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	అపరిచితుడు (తెలుగు) - 10.35, మిరల్ (తెలుగు) - 1.50, కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (తెలుగు) - 4.40, 10.30, బాక్ (తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కృష్ణమ్మ (తెలుగు) - 1.20, 7.25, కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (ఇంగ్లిష్) - 4.15, అపరిచితుడు - 10.20
స్క్రీన్-2	ది గార్‌ఫీల్డ్ మూవీ (ఇంగ్లిష్) - 12.00, 2.25, 4.50, 7.15, 9.40
స్క్రీన్-3	కర్తం భుక్తం (హిందీ) - 1.10, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 4.05, శ్రీకాంత్ (హిందీ) - 7.00, 10.00
స్క్రీన్ -4	నటరత్నాలు (తెలుగు) - 12.10, దర్శిని (తెలుగు) - 2.50, మిరల్ (తెలుగు) - 5.30, 10.30, అక్కడ వారు ఇక్కడ ఉన్నారు (తెలుగు) - 8.25

వైభవంగా వాసవీమాత జయంతి

నిజామాబాద్‌నాగారం: నగరంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యాకాపరమేశ్వరిమాత జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య పట్టణ సంఘంలో కన్యాకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డోలారోహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా కుటుంబ సమేతంగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్టే అని, అమ్మ ఆశీర్వాదంతో రామరాజ్య స్థాపన కూడా జరుగుతుందన్నారు. తాను ఎల్లప్పుడూ ఇందూర్ ప్రజలకు అండగా ఉంటానన్నారు. నిరుపేద ఆర్యవైశ్యులకు తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు. అనంతరం ఆర్యవైశ్యులలో నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు నెలవారీ పెన్షన్ కింద తన ట్రస్ట్ ద్వారా నెలకు రూ.200 ఇస్తానని హామీ ఇస్తూ మొదటి నెలగా లబ్ధిదారులకు పెన్షన్ ఇచ్చారు. అనంతరం ధన్‌పాల్ కుటుంబాన్ని వాసవి ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. దొంతుల కాశీవిశ్వనాథం గుప్తా, కొండ నరేందర్ గుప్తా, పెండ్యాల శ్రీనివాస్ గుప్తా, పాల్తి రవి కుమార్ గుప్తా, గాలి శ్రీనివాస్ గుప్తా, కొండ వీరశేఖర్ గుప్తా, ఆగమయ్య, ఎం సాని రవి, గజవాడ శ్రీనివాస్, ఇల్లెందుల ప్రభాకర్ పాల్గొన్నారు.




పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ .. ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు రామాలయం ఆవరణలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు వాసవి మాత చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఆర్య వైశ్య సంఘం మండలాధ్యక్షుడు మురళి, రామాలయ కమిటీ చైర్మన్ పురుషోత్తం, బూస రాజు, బచ్చు మారుతి పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలోవాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అమ్మవారికి పల్లకీసేవ, పారాయణం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సభ్యులు నూకల రాజయ్య, రాజశేఖర్, గంగాధర్, సిద్దేశ్వర, ప్రవీణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ గ్రామంలో ఆర్యవైశ్యులు వాసవీమాతా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాసవీ మాతాకు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు



రామడుగులో..



కులాస్‌పూర్ గ్రామంలో..

ఆధ్యాత్మికం..

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి)లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శనివారం బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. సుహాసినులు కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త రావుల బ్రహ్మానందం, జంపాని లక్ష్మీనారాయణ, రవిబాబు, నాగేశ్వరరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ధర్పల్లి: మండలంలోని మైలారం గ్రామంలో విశ్వబ్రాహ్మణ కులస్తుల ఆధ్వర్యంలో శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు హోమం నిర్వహించి ప్రత్యేక పూజలను చేపట్టారు. భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు గణేష్, భూమేష్ ,శేఖర్ సుభాష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఊరేగింపు



ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ముదిరాజ్ సంఘ పెద్దలున్నారు.

నిమిషంబికామాతకు ప్రత్యేక పూజలు



ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లీలో శనివారం నకషి సంఘం ఆధ్వర్యంలో నిమిషంబిక మాత జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞ యాగాదులు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. అనంతరం కోటగల్లీలో శోభాయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తదితరులున్నారు.